క్లుప్తంగా

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

అర్వపల్లి : ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశాలకు అడ్మిషన్ల గడువును ఈనెల 21వరకు ప్రభుత్వం పొడిగించిందని అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ జెల్లా ప్రసాద్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ సైరెడ్డి మల్లారెడ్డి శనివారం తెలిపారు. ఈ నెల 21వరకు అపరాధ రుసుముతో అడ్మిషన్లు పొందవచ్చని సూచించారు. ఇతర వివరాలకు 9848847273 సెల్ నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మృతి



నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చిగుర్ల రాములు(85) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా అతడి మృతదేహంపై పలువురు నాయకులు ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు మచ్చ నర్సయ్య, సిరికొండ లక్ష్మి, లతీఫ్, రాములు ఉన్నారు.

సీపీఎం సీనియర్ నాయకురాలుకు నివాళి

ఆత్మకూర్ (ఎస్) : అనారోగ్యంతో మృతిచెందిన మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు, మాజీ వార్డు మెంబర్ కోట పెంటమ్మ మృతదేహానికి ఆ పార్టీ మండల నాయకులు శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడారు. పెంటమ్మ మృతి గ్రామంలో పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి తండా చంద్రయ్య, బెల్లంకొండ మాణిక్యం, కానుగు దుర్గయ్య, మారపాక సైదులు, ఐలయ్య, మాజీ ఎంపీటీసీ పిడమర్తి నరసయ్య, బండారు నాగయ్య, పొట్ట పెంజర వీరయ్య, భిక్షం, ఎరగాని లింగయ్య, దేవరకొండ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ స్నేహలత

తిరుమలగిరి : ఐకేపీ వీఓఏల వేతనం పెంచి జీఓ విడుదల చేసినందుకు సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ చిత్రపటాలకు శనివారం మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, వైస్ ఎంపీపీ సుజాత, మంజుల, సైదయ్య, విజయలక్ష్మి, యాదగిరి, మల్లేష్, సంధ్య, సరస్వతి, లాలు పాల్గొన్నారు.

అమరులను స్మరించుకోవాలి



రిటైర్డు జవాన్ సోమయ్య ఇంటి నుంచి మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

అర్వపల్లి : దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. నా మట్టి – నా దేశం కార్యక్రమంలో భాగంగా శనివారం అర్వపల్లిలోని రిటైర్డు జవాన్ ఇమ్మడి సోమయ్య ఇంటి నుంచి బీజేపీ నాయకులు మట్టిని సేకరించారు. కార్యక్రమంలో వై. దీన్‌దయాల్, మేడబోయిన యాదగిరి, కూర శంకర్, మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, వేముల సత్తయ్య, సురేష్, నరేష్ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్



తిరుమలగిరి : వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



నూతనకల్ : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భానుపురి : ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమాని సాజిద్‌ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సామ వెంకట్‌రెడ్డి, ఖాసీం, జాని, శ్రీకాంత్, ప్రసాద్, రహీం తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం తిరుమలగిరి మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు తిరుమలగిరి ఎక్స్ రోడ్డులో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, జమ్మిలాల్, హఫీజ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, ప్రేమ్‌ప్రసాద్, భాస్కర్, రామోజీ, మల్ల య్య, కృష్ణ, లింగయ్య, అశోక్, రాజు నాయక్, రాకేష్, జితేందర్, ఉపేందర్ పాల్గొన్నారు.

పేద ప్రజల పక్షపాతి వైఎస్సార్

పెన్‌పహాడ్ : దివంగత మహానేత వైఎస్సార్ పేద ప్రజల పక్షపాతి అని వైఎస్సార్ అభిమాన సంఘం నాయకులు అన్నారు. వైఎస్సార్ వర్ధంతి వేడుకలను శనివారం చీదెళ్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి గోపయ్య, గుడిపూరి శేఖర్, మండవ ఉదయ్, గొబ్బి సందీప్, చింత రాంబాబు, పరెడ్డి రమేష్‌రెడ్డి, చింత గోపి, పోతురాజు భాస్కర్, బొల్లం వెంకటయ్య, వీరయ్య, దేశగాని రాజీవ్‌గాంధీ, తుమ్మల రాములు, గోవర్ధనచారి, మర్రిపెల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు నాయకులు అన్నారు. శనివారం మండల పరిధిలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ, వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు ముత్యం రవిగౌడ్, తీగల గిరిధర్‌రెడ్డి, దరిపెల్లి వీరన్న, కట్టా మల్లారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, బండపల్లి సాగర్, జూలూరి కేశవచారి, జటంగి గణేష్, ఇమ్మారెడ్డి మహేష్‌రెడ్డి, ఉప్పుల శ్రీను, నెల్లుట్ల మహేష్, ఇమ్మారెడ్డి నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.



సూర్యాపేటలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సాజిద్‌ఖాన్, తదితరులు

చివ్వెంల : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని జి.తిరుమలగిరిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇరుగు శాంతి కుమార్, సతీష్, గోపిచంద్, అంజయ్య, నరేష్ పాల్గొన్నారు.



నూతనకల్‌లో వైఎస్సార్‌టీపీ నాయకులు..



పెన్‌పహాడ్ : చీదెళ్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అభిమానులు



చివ్వెంల : జి.తిరుమలగిరిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

ధనియాకుల లక్ష్మమ్మకు నివాళి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధనియాకుల లక్ష్మమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్‌గా ఆమె గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్‌లు ధనియాకుల కోటమ్మ, మీసాల రమణ, మామిడి అంజయ్య, బిట్టు నాగేశ్వర్‌రావు, మండలి మల్లయ్య, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, దంతాల వెంకన్న, సోమయ్య, సైదులు, లచ్చయ్య, మురళి, సతీష్, మామిడి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మ కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధురాలు, మాజీ సర్పంచ్ ధనియాకుల లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో మృతురాలి కుటుంబాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫరూక్, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



పెన్‌పహాడ్ : లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

రెగ్యులరైజ్ చేయాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : 2008లో ప్రభుత్వ, ప్రైవేటు హెచ్ఎంఆర్ఐ సంస్థ ద్వారా నియామకమైన 104 ఉద్యోగులు ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనంలో విధులు నిర్వహిస్తున్నందున రెగ్యులరైజ్ చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు భూతరాజు సైదులు కోరారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకట్రావు, డీఎంహెచ్ఓ హర్షవర్ధన్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, ఉపేందర్, రవి, రాజు, మమత, నాగమణి పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న కేసీఆర్

నూతనకల్ : టీచర్ పోస్టుల ఖాళీలను భర్తీ చేసే విషయంలో సీఎం కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు కొండగడుపుల ప్రవీణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎన్ఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 25వేలతో మెగా డీఎస్సీని తక్షణమే ప్రకటించాలని, డీఎస్సీలో ప్రమోషన్ల ఖాళీలను చూపించాలని కోరారు. ఆర్ట్, క్రాఫ్ట్ ఖాళీలను వెంటనే ప్రకటించాలని, ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రైవేట్‌కు దీటుగా బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు బొడ్డుపల్లి అంజయ్య, మరికంటి అశోక్, ఇమ్మారెడ్డి రాజాబహాదూర్‌రెడ్డి, ఉప్పుల మురళి, కుంచం ఎల్లి, అజయ్, రాకేష్, సందీప్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

బీఆర్ఎస్‌లో యాదవులకు సముచిత స్థానం



మాట్లాడుతున్న కోడి శ్రీనివాస్ యాదవ్

మద్దిరాల : యాదవులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ బీఆర్ఎస్ అని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోడి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బహుజన వాదం ముసుగులో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య అనేక అరాచకాలకు పాల్పడ్డారని అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డిని అకారణంగా బదనాం చేసే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యువజన నాయకుడు వల్లపు రమేష్ యాదవ్, మేకల అరుణ్ యాదవ్, తీగల రవి, దగ్గుల సురేష్, కోడి మహేష్, అనిల్, సాయి, వేణు పాల్గొన్నారు.

మహిళలు, విద్యార్థినుల భద్రతకే షీ టీమ్స్

సూర్యాపేటటౌన్ : విద్యార్థినులు, మహిళల భద్రత కోసం షీ టీమ్స్ పని చేస్తాయని డీఎస్పీ నాగభూషణం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు షీ టీమ్స్, మహిళల, విద్యార్థినుల రక్షణ, చట్టాలు, సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలన్నారు. మహిళలు, విద్యార్థినులు ఆపద సమయంలో 100కు డయల్ చేయాలని, జిల్లా షీ టీమ్ నంబర్ 8712686056 ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ బాలు నాయక్, ఏఎస్ఐ పాండు నాయక్, హెడ్ కానిస్టేబుల్ జాఫర్, కానిస్టేబుల్ శివరామ్, మహిళా కానిస్టేబుల్ సాయిజ్యోతి, కళాశాల ప్రిన్సిపల్ సునీలా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ నాగభూషణం

పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యం

భానుపురి : పేదలను ఆదుకోవడమే కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సెంటర్ లక్ష్యమని సీడబ్ల్యూసీ అధ్యక్షుడు రత్నప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని విజయాకాలనీలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నిరుపేద పురుషులకు రూ.4లక్షల వ్యయంతో సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీజియన్ కోఆర్డినేటర్ బొజ్జ ప్రశాంత్, సభ్యులు ఎస్. జయరాజ్, ఎం.జ్ఞానేష్, వడ్డె రాజు, వి.దయాకర్, వంగాల లాజరస్, సాంద్రపాటి లాజరస్, జిల్లపల్లి కిరణ్ పాల్గొన్నారు.



కుట్టుమిషన్లు, సైకిళ్లు అందిస్తున్న కమిటీ సభ్యులు

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న దిలీప్ కుమార్

తిరుమలగిరి : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ కమిటీ సభ్యులు పని చేయాలని బీజేపీ దళిత నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ కోరారు. శనివారం తిరుమలగిరిలో బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో బూత్ కమిటీలను పటిష్ట పరచాలని కోరారు. 14వ తేదీన నిర్వహించే నియోజకవర్గ స్థాయి సమావేశానికి బూత్ కమిటీ సభ్యులందరూ హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కోక స్వీనర్ వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు యాదగిరి, సోమయ్య, వెంకన్న, హన్మంతు, బంగార్రాజు, మహేందర్, రమేష్, శంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వాలు నిత్యావసరాల ధరలు తగ్గించాలి

నాగారం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసరాల ధరలు తగ్గించి సామాన్యులపై ఆర్థిక భారం తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిత్యావసరాల ధరలు పెరగడం వల్ల నిరుపేదలు ఏమీ కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరలు తగ్గించాలని కోరుతూ ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు సీఐటీయూ మండల కార్యదర్శి గూడపూరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భిక్షం, మహేందర్, పద్మ, స్వరూప, అంజయ్య, యాదమ్మ, పిచ్చయ్య, మల్లయ్య, వెంకన్న, మారయ్య తదితరులు ఉన్నారు.

మంత్రిపై విమర్శలు చేస్తే సహించేది లేదు

నాగారం : మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిపై భూకబ్జాకోరు అయిన వట్టె జానయ్యయాదవ్ విమర్శలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, హైకోర్టు అడ్వకేట్ కడియం పరమేశ్వర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. యాదవుల పక్షపాతి మంత్రి జగదీష్ రెడ్డి అని అన్నారు. తన స్వార్థం కోసం వట్టె జానయ్య యాదవ్ మంత్రిపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. సూర్యాపేటలో మంత్రి జగదీష్ రెడ్డికి హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు.

అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలని వినతి

నాగారం : అర్హులందరికీ రాజకీయాలకు అతీతంగా దళితబంధు, బీసీబంధు పథకాలను వర్తింపజేయాలని బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ బ్రహ్మయ్యకు, ఎంపీడీఓ జి.శోభారాణికి వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. దళితబంధు, బీసీబంధు పథకాలను కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇస్తూ అర్హులను విస్మరిస్తున్నారని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో మండలంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు ఈదుల యాదగిరి, కార్యదర్శులు అందె బాలరాజు, తాండోజు వెంకన్న, శేఖర్, ఎలేందర్, సైదులు, నాగరాజు, యాకోబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

18ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు కావాలి



అర్వపల్లి : తిమ్మాపురంలో ఓటరు లిస్టును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి



తుంగతుర్తిలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

అర్వపల్లి : 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి కోరారు. శనివారం తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. అక్టోబర్ 1నాటికి 18ఏళ్లు నిండేవారు కూడా కొత్తగా ఓటు హక్కు పొందడానికి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆదివారం కూడా ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం జరుగుతుందని తెలిపారు. సవరణలు కూడా చేసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్‌రెడ్డి, బీఎల్ఓలు జీడి రాధ, పరమేశ్వరి, అరుణ పాల్గొన్నారు.

తుంగతుర్తి : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ మండలాల తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో బూత్ లెవెల్ అధికారులు ఓటు నమోదు ప్రక్రియను చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు యాదగిరి రెడ్డి, రమణారెడ్డి, అమీన్ సింగ్, బ్రహ్మయ్య, శ్రీనివాస్, పాల్‌సింగ్, రాంప్రసాద్, శేషగిరిరావు, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి : 18 ఏళ్లు నిండినవారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రమణారెడ్డి కోరారు. శనివారం పలు గ్రామాల్లో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్ పాల్గొన్నారు.

నాగారం : 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వి.బ్రహ్మయ్య అన్నారు. ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం నాగారం, శాంతినగర్, పసునూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. సెప్టెంబర్ 2, 3 తేదీలలో గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల వద్ద ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబరు 1, 2023 నాటికి 18 సంవత్సరాల నిండే వారు కూడా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ షాహిన్‌బేగం, ఆర్ఐ లక్ష్మీనర్సింహారావు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

గౌడలకు అధిక సీట్లు కేటాయిస్తేనే మద్దతు

ఆత్మకూర్ (ఎస్) : రానున్న ఎన్నికల్లో గౌడలకు అధిక సీట్లు కేటాయించిన పార్టీకే తమ మద్దతు ఉంటుందని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టె విజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా గౌడ కులస్తుల ఓట్లే అధికంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చొగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు శిగ జానయ్య గౌడ్, దంతురి సోమన్న గౌడ్, సంయుక్త కార్యదర్శి తాడూరి సైదులు గౌడ్, అధికార ప్రతినిధి చొగాని వెంకటేశ్వర్లు గౌడ్, తోనూకునూరి అశోక్ గౌడ్, జలగం మల్లేష్ గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయ్‌కుమార్

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



దురాజ్‌పల్లి : ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



ఆత్మకూరులో..



పెన్‌పహాడ్‌లో..

దురాజ్‌పల్లి : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు శనివారం సూర్యాపేటలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో గ్యాస్ లేని పేద కుటుంబాలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా ఉచితంగా గ్యాస్ అందించారని తెలిపారు. ఇప్పుడు ఉజ్వల గ్యాస్‌కు రూ.400, జనరల్ గ్యాస్‌కు రూ. 200 తగ్గించారని అన్నారు. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో క్రూడ్‌ఆయిల్ రేట్లను బట్టి గ్యాస్ ధరల్లో పెరుగుదల, తగ్గుదల ఉంటుందని అన్నారు. కానీ ప్రతిపక్షాలు ఇవేమీ పట్టనట్టు కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా నాయకులు బూర శకుంతల, నాయకులు కర్నాటి కిషన్, మన్మథరెడ్డి, చల్లమల్ల నరసింహ, పోలగాని ధనుంజయగౌడ్, కట్కూరి కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరను తగ్గించడంపై హర్షం చేస్తూ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, పార్టీ నాయకులు బైరెడ్డి వెంకట్ రెడ్డి, గిలకత్తుల వెంకటయ్య, అబ్బగాని శ్రీరాములు, చిత్తలూరి జయమ్మ, జలగం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు తగ్గించినందుకు మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శనివారం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గజ్జల వెంకట్‌రెడ్డి, తూముల సాయి, చెన్ను రమణారెడ్డి, రంగినేని విజయ్‌కుమార్, రాపర్తి వెంకన్న, చామకూరి వెంకటేష్, నరహరి, ఆరే ప్రభాకర్, చినపంగి నాగరాజు, రాములు, సతీష్, పరమేష్, సంతోష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నూతనకల్: మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మహేశ్వరం భిక్షమ్మ, సందనబోయిన అరువమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మహేశ్వరం చంద్రకళవెంకటయ్య, సర్పంచ్ కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, అంజయ్య, మల్లారెడ్డి, సాగర్, మహేష్, దరిపెల్లి వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీకి సన్మానం

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో సీఆర్పీగా పనిచేస్తున్న నరేష్ తిరుమలగిరికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నరేష్‌ను ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ లింగయ్య, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు రాజేష్, మల్లయ్య, సరిత, ఉపేందర్, సిబ్బంది వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

తిరుమలగిరి: మండలకాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్‌కు ఇటీవల కాలు గాయంతో ఆపరేషన్ జరిగింది. దీంతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య శనివారం నరేష్‌ను పరామర్శించారు. కిషన్‌రావు, గోవర్ధన్, హఫీజ్, వీరేష్ తదితరులున్నారు.

‘అన్యాయం జరిగితే ఊరుకోం’

సూర్యాపేట రూరల్ : సూర్యాపేటలోని 13వ వార్డు గాంధీనగర్, భాషనాయక్ తండాకు చెందిన గౌడ మహిళ దొనికెని స్వాతికి అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని సూర్యాపేట గౌడ కుల నాయకులు అన్నారు. వట్టె జానయ్య యాదవ్ బాధితుల్లో అత్యధికంగా బడుగు, బలహీన వర్గాల పేదలే ఉన్నారని అన్నారు. అందులో ఒకరైన బాధితురాలు స్వాతిని శనివారం వారు కలిసి న్యాయం జరిగే వరకు పోరాడుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు బైరు వెంకన్నగౌడ్, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, కక్కిరేణి నాగయ్యగౌడ్, బూర బాలసైదులుగౌడ్, అనంతుల యాదగిరి, కటికం శ్రీనివాస్ గౌడ్, దేశగాని శ్రీనివాస్‌గౌడ్, పల్స వెంకన్నగౌడ్, గోపగాని వేణుధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలితో మాట్లాడుతున్న నాయకులు